06ATP27_06ATP27.qxd 30-05-2025 PM 10:44 Page 1



## వీరభద్రస్వామి హుండీల ఆదాయం రూ.12.63 లక్షలు

**-హుండీల్లో 7 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి**

**-10 నెలల కాలానికి ఆలయానికి పెరిగిన హుండీ ఆదాయం**

ఉరవకొండ, మే 30 ప్రభాతవార్త



హుండీ కానుకల లెక్కిస్తున్న దృశ్యం

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో గల ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలోని హుండీ కానుకల ఆదాయం 12,63,028 రూపాయలు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూరుస్వామి పర్యవేక్షణలో హుండీలను తెరిచి భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగిందన్నారు. ఆలయానికి 10 నెలల కాలానికిగాను హుండీల ద్వారా 12,63,028 రూపాయల ఆదాయంతోపాటు 7 గ్రాముల బంగారు, 200 గ్రాముల వెండి ఆభరణాలు వచ్చాయన్నారు. గతంతో పోల్చితే ఆలయానికి హుండీల ఆదాయం పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, పాల్తూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హక్కులను తెలుసుకొని బాధ్యతగా జీవించాలి

**-పౌర హక్కుల దినోత్సవంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా**



మూలగిరిపల్లిలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, మే 30 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ హక్కులను తెలుసుకొని బాధ్యతగా జీవించాలని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా అన్నారు. మండల పరిధిలోని మూలగిరి పల్లి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఒక వ్యక్తి పౌరుడిగా కలిగివున్న హక్కులను గౌరవించి, ప్రోత్సహించేందుకే పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. హక్కులను తెలుసుకొని వాటిని కాపాడుకొంటూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ సమాజంలో సమానంగా గౌరవింపబడాలన్నారు. పౌర హక్కుల్లో శారీరక, మానసిక సమగ్రత, జీవితం, భద్రత, వివక్ష నుండి రక్షణ, గోప్యత, ఆలోచన, స్వేచ్ఛ, వాక్కు, మతం, పత్రికా స్వేచ్ఛ, సభ, కదలిక వంటి హక్కులు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో వివిధ అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామకృష్ణ, వీఆర్వో ఉలిగప్ప, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ఏర్పాటుకు భూముల గుర్తింపు

అగళి, మే 30 ప్రభాతవార్త

అగళి మండలంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.సాగులోలేని భూములను రైతులకుఇష్టంఉంటే వారి భూములను తీసుకుని సోలార్ పరికరాలను ఏర్పాటుచేసి విద్యుత్‌ను తయారు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఒక ఎకరాకు సంవత్సరానికి దాదాపు 31వేలు రైతులకు చెల్లిస్తారు. అటు రైతుల భూమి అలానే ఉంటుంది. అద్దె మాత్రం వస్తూ ఉంటుంది. ఇది రైతులకు ఎంతో ఉపయోగకరం. అందులోభాగంగా ఇటీవల విశ్రాంతి జాయింట్ కలెక్టర్ మండలాన్ని పర్యటించి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు భూములను పరిశీలించారు. రైతుల ఇష్టం మేరకు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు భూములను గుర్తిస్తారు.

## ఘనంగా మహాలక్ష్మి వేడుకలు

అగళి, మే 30 ప్రభాతవార్త



మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రతి మంగళవారం శుక్రవారం రోజు ఆ దేవికి ఇష్టమైన రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహాలక్ష్మిని వివిధ రకాల పూలతో చూడముచ్చటగా అలంకరించారు. ఇప్పటికీ కొల్హాపురి మహాలక్ష్మి జాతర మొదలైదాదాపు50రోజులు గడుస్తున్నా ఇప్పటికీ మహాలక్ష్మిపూజలకు భక్తులు బాగా వెళ్తున్నారు. ముఖ్యంగా ఏడాదికోసారి గంగపూజతోపాటు మహాలక్ష్మికి హారతులను అలంకరించి దానిని గన్నేరు పూలతో, వేపాకులతో అలంకరించి దేవి దేవాలయంచుట్టూ మూడు ప్రదక్షిణల అనంతరం వాటిని దేవాలయానికి వేస్తారు. గన్నేరు పూలు అంటే మహాలక్ష్మికి మహాఇష్టం కావున గన్నేరు పూలను అలంకరించి హారతులను చేసి పూజలు నిర్వహిస్తారు. మహా మంగళహారతి అనంతరం ఆలయ మండలివారు భక్తులకు సోమవారం, మంగళవారం, శుక్రవారం రోజు అన్న ప్రసాదాన్ని వితరణ చేస్తారు.

## నేడు శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా...!

ధర్మవరం రూరల్ మే 30 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో పుట్టపర్తి రోడ్డు సాయిబాబా గుడి సర్కిల్ నందు గల శ్రీనివాస డిగ్రీ కళాశాల యదు బాలాజీ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శనివారం శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ మరియు ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కంపెనీ వారు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ముసలి రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు అన్ని కళాశాలల న్నయదు 2023,2024,2025, సంవత్సరం లో డిగ్రీ అర్హత పూర్తి చేసుకున్న యువతి యువకులు శనివారం ఉదయం 9 గంటలకు కళాశాల నందు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చు అని ఈ అవకాశాన్ని అర్హత పొందిన ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## ధర్మవరంలో ముసుగు దొంగల చోరీ...!

**రూ.2.80లక్షల నగదు, 5.8తులాల బంగారు ఆభరణాలు అపహరణ...!**

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)

ధర్మవరంపట్టణంలోని గీతానగర్లో గురువారం రాత్రి పోలేపల్లి కోనశేఖర్గుప్తా ఇంటిలో చోరీ జరిగినట్టు వన్ టౌన్ సీఐ నాగేం ద్రప్రసాద్ తెలిపారు. సీఐతెలిపిన వివరాల మేరకు.. గీతానగర్కు చెందిన కోనశేఖర్గుప్తా త్రిబుల్ ఎక్స్‌పుడీలర్గా పనిచేస్తున్నాడు. వీరు ఇంటిలో ఒగదిలో నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దొంగలు మరోగదిలో కిటికీని తొలగించి లోపలికి ప్రవేశించి రూ.2.80లక్షలు, రూ.2.90లక్షలు విలువ చేసే 5.8 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్టు సీఐ తెలిపారు. బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు సీఐ తెలిపారు.

## ఆర్డీటీపై ఆంక్షలు తొలగించాలి...!

**సిడబ్ల్యుసి మెంబర్ రఘువీర,**

మడకశిర టౌన్ మే 30 ప్రభాతవార్త,




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్రమంత్రి, ఆంధ్ర ప్రదేశ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులుకు లేఖ లను వ్రాశానని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరా రెడ్డి పేర్కొన్నారు, మడకశిర మండల పరిధిలోని శుక్రవారం నీలకంఠాపురం స్వగ్రామంలో విలేకరుల సమావేశంలో సి డబ్ల్యు సి మెంబర్ రఘువీరా రెడ్డి మాట్లాడుతూ 4లక్షల 50 వేలు పైగా కుటుంబాలకు విద్య, వైద్య, వ్యవసాయం, అనేకమైనటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది,ఆర్డీటీకి విదేశీ నిధులు అందకుండా విధించిన అంక్షలను కేంద్ర ప్రభుత్వం తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్రం మంత్రి, అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్, పయ్యావుల కేశవ్. సవితమ్మ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరిలకు లేకను వ్రాయడం జరిగిందన్నారు.1970లో ఎఫ్‌సీఆర్ఏలో నమోదైన ఆర్డీటీ సంస్థ 50 ఏళ్లుగా మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా నిస్వార్థ సేవలందిస్తోంది. విదేశీ నిధులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. ఇప్పుడు ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ నిలిపివేయడంతో ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాపై ప్రభావం పడనుంది. జిల్లాలో పేదలనుంచి సంపన్నుల వరకు ఆర్డీటీ సేవలు పొందని కుటుంబాలు లేవంటే అతిశయోక్తి కాదు. ఇలాంటి సంస్థ గురించి కేంద్రానికి నివేదించి సేవలను పునరుద్ధరించాల్సిన బాధ్యత జిల్లా ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది అన్నారు.

## మండలానికి చేరిన ఖరీఫ్ సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు

అమరాపురం మే 30 ప్రభాతవార్త



వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం మండలంలోని రైతులకు సబ్సిడీ క్రింద పంపిణీ చేయడానికి వేరుశనగ విత్తన కాయలు శుక్రవారం లారీ ద్వారా ఒక లోడ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సేవ కేంద్రంలో నిల్వ ఉంచిన సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను వ్యవసాయ అధికారి మంజునాథ్ సమక్షంలో మాజీ జడ్పిటిసి కే.నరసింహామూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కనకనపల్లి మంజు తారక్ లు పరిశీలించారు. రైతులు వేరుశనగను ముందస్తు సాగు చేసుకోవడానికి విత్తనాలు బాగున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఒ జగదీష్, విస్తరణాధికారి అమర్నాథ్ రెడ్డి రైతు సేవా కేంద్రం అధికారులు మహాలక్ష్మి, రంగనాథ్ రైతులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి ఈరలక్కప్ప**



మాట్లాడుతున్న వైకాపా ఇన్చార్జ్ దృశ్యం

అమరాపురం మే 30 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈరలక్కప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌడనకుంట చెరువు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పార్టీ అనుబంధ కమిటీల ఏర్పాటుపై మండల వైకాపా నాయకులు కార్యకర్తల సమావేశం మండల వైకాపా అధ్యక్షుడు త్రిలోక్ నాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైకాపాఇన్చార్జి ఈరలక్కప్ప తోపాటు రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ తను జగన్మోహన్ రెడ్డి మనిషినని కార్యకర్తలు నాయకులు ఏ సమయంలో నైనా తనకు సమాచారం అందిస్తే ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. సమిష్టి కృషి ద్వారా రాబోవు సంస్థాగత ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కి ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. దీన్ని ప్రజల్లో తీసుకెళ్లడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానికంగా నాయకులు విభేదాలకు పోకుండా జగన్మోహన్ రెడ్డిని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ రాష్ట్ర కమిటీ లో మండలానికి ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరలో అమరాపురం మండలానికి చెందిన నాయకులతో అధినేత జగన్ తో కలిసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయనతెలిపారు. వైకాపా బీసీసెల్ రాష్ట్రఉపాధ్యక్షుడు హాలుకూరు కాంత రాజు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని సూచించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి సహకరిస్తానని వైకాపా శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న ముఖ్య నాయకులు ఏ.నారాయణప్ప, ఎంపీటీసీలు నాగభూషణ్ ,హనుమంతరా య, నారాయణ గౌడ్,కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, ఎస్సీ సెల్ వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్,జీకే మూర్తి తదితరులు మాట్లాడుతూ ఇకపై మండలంలో కమిటీలు వేసేటప్పుడు పూర్తిస్థాయి నాయకుల కార్యకర్తల అభిప్రాయం మేరకే ఏర్పాటు చేయాలని కష్టపడిన వారికి ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. పార్టీ కమిటీ,బూత్ కమిటీలు ఏర్పాటుపై స్థానిక నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, హాలుకూరు సురేష్ ,వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్ కుమార్,మాజీ డైరెక్టర్ గగన, ఎంపీటీసీలు నారాయణ కెంచప్ప, మంజునాథ్, నాగభూషణ్, సర్పంచ్ సదానంద్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రసాద్, ఆటో తిప్పేస్వామి, అనిల్ కుమార్,ర వీంద్ర,, బీడీ మూర్తి ,దేవరాజు, శివరం మంజు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, రంగనాథ్, నంజుండ, లోకేష్, రామ్మూర్తి,ఈరన్న, ఓబులేష్, మోరు బాగల్ యంజారప్ప, జగదీష్ ,శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పోలీసుల అదుపులో దొంగ

గుత్తి, మే 30 ప్రభాతవార్త

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న నంద్యాల జిల్లాకు చెందిన ఓ దొంగను రైల్వే సిబ్బంది అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా సంజామల మండలానికి చెందిన జయరాజ్ అలియాస్ దేవరాజ్ అనే వ్యక్తి మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్లే రైలులోని ఏసి బోగీలో అనుమానాస్పదంగా సంచరించడంతో సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి అతన్ని గుత్తి కోట రైల్వే స్టేషన్‌లో పోలీసులకు అప్పగించారు. ఇతని వద్ద ఒక సెల్‌ఫోను, 20 గ్రాముల తాళిబొట్టు చైన్, 10 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు అతన్ని విచారిస్తున్నారు.

## వడిసిలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

మడకశిర మే 30 ప్రభాతవార్త:



మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్లో వెలసిన శ్రీ వడిసిలమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం మడకశిర పట్టణం శ్రీ మణికంఠ సోలార్ పవర్ ప్రోపరేటర్ స్రవంతి హనుమంత రాయుడు కుటుంబంచే తమలాపాకులతో విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు మహా మంగళహారతి తీర్థ ప్రసాదం, తదితర కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారి పూజలో పాల్గొని దర్శనం చేసుకుని మొక్కుబడులు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని పూజారి రాధా కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మ అనాథాశ్రమానికి....పెద్దల పేరిట ట్రస్ట్‌కు రూ.5 లక్షల విరాళం

**-శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ పేరిట విరాళం అందజేత**

**-దాతలను సన్మానించిన డాక్టర్ దేవిరాజుస్వామి**

గోరంట్ల, మే 30 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దాతలు

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి శ్రీమారెమ్మ దేవాలయం శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథ పిల్లల కోసం అమ్మ అనాథ శరణాలయం నూతనంగా నిర్మిస్తున్నారు ఇందులో భాగంగా గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లికి చెందిన రిటైర్డ్ లైన్‌మెన్ రామ్మోహన్‌రెడ్డి, నాగమల్లేశ్వరి, నవీన్‌రెడ్డిలు అనాథ శరణాలయం కోసం కీర్తిశేషులు గుజ్జుల పోలీస్ అంకిరెడ్డి, మునెమ్మ, కుడుముల మునిరెడ్డి, సుబ్బమ్మల జ్ఞాపకార్థం శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ దేవిరాజుస్వామి చేతుల మీదుగా 5,00,116 రూపాయల విరాళం అందచేశారు. అనంతరం దాతలు రామ్మోహన్‌రెడ్డి, నాగమల్లేశ్వరి, నవీన్‌రెడ్డిలకు శ్రీమారెమ్మదేవి ఆలయం తరపున డాక్టర్ బి.దేవిరాజుస్వామి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. దాతలు వారి కుటుంబ సభ్యులకు శ్రీమారెమ్మదేవి ఆశీస్సులు వుండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు దేవిరాజ్‌స్వామి తెలిపారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు రామ్మోహన్‌రెడ్డి, నాగమల్లేశ్వరి, నవీన్‌రెడ్డిల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి. ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత ఉర్దూ డిఎస్‌సి మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సిఇడిఎం తయారు చేసిన ఉచిత ఉర్దూ డిఎస్‌సి మెటీరియల్‌ను స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఫైరోజ్ అహమ్మద్ చేతుల మీదుగా అందించారు, ఈ మెటీరియల్‌ను ఉర్దూ డిఎస్‌సి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఫైరోజ్ అహమ్మద్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉర్దూ టీచర్లుగా రావాలని ఈ ఉచిత మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా సిఇడిఎం డైరెక్టర్‌కు అందరు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల జనరల్ సెక్రెటరీ గౌస్‌బాష, టీచర్ హిదాయతుల్లాతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైబి.హళ్ళి జనార్ధన్‌రెడ్డి కుమార్తె టియారెడ్డి జన్మదిన వేడుకలు



బేబి టియారెడ్డి



చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న టియారెడ్డి

మడకశిర మే 30 ప్రభాతవార్త;

మండల పరిధిలోని వైబి.హళ్ళి గ్రామ వాస్తవ్యుడు వైఎస్.జనార్ధన్‌రెడ్డి కుమార్తె టియారెడ్డి ఐదవ సంవత్సరం జన్మదిన వేడుకలను శుక్రవారం దుబాయిలోని జుమేరా లేక్ టవర్స్ (జేఎల్‌టి) లోని ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి చిన్నారుల మధ్య జనార్ధన్‌రెడ్డి కుమార్తె టియారెడ్డి చేత కేక్‌ను కట్ చేయించి అందరికి కేక్‌ను, స్వీట్లను పంచిపెట్టి టియారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

## గుత్తిలో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

గుత్తి, మే 30 ప్రభాతవార్త

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తున్నది సిఐటియు మాత్రమేనని కార్మిక సంఘం నేతల పేర్కొన్నారు. స్థానిక గాంధీచౌక్ వద్ద శుక్రవారం ఆ సంఘం 56వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లేష్, నిర్మల, రేణుక, మురళి, అశోక్, ప్రశాంత్, వెంకటేష్, మోహన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

## ప్రైవేట్ సర్వేయర్ పెత్తనం రెవిన్యూ యంత్రాంగం దాసోహం

**అనధికార విధులు లక్షలాది రూపాయలు వసూళ్లు**

**ఇష్టానుసారంగా సర్వేలు చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు**

గుడిబండ మే 30 ప్రభాతవార్త

మండలంలో ఓ ప్రైవేట్ సర్వేయర్ వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. మండల కేంద్రమైన గుడిబండ రెవిన్యూ కార్యాలయంలో 2015 వ సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక ప్రైవేటు వ్యక్తిని సర్వేయర్ గా ప్రభుత్వం నియమించింది. సదరు ప్రైవేట్ సర్వేయర్ అనతి కాలంలోనే తనకున్న పలుకుబడి అతి తెలివితేటలతో మండల రెవెన్యూ కార్యాలయం మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని మండల స్థాయి అధికారులను శాసించే స్థాయికి ఎదిగాడు. దీనిని ఆసరాగా చేసుకొన్న సదరు ప్రైవేట్ సర్వేయర్...తినేవాడికి ఏదైతేనేమి... అన్న చందంగా మండలంలో ని అనేక గ్రామపంచాయతీలో అనధికారికంగా సర్వే లు చేస్తూ ఎవరు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తే వారికి అనుకూలంగా సర్వే రిపోర్టులు, స్కెచ్ లు తయారుచేసి తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట సబ్ డివిజన్లు సైతం చేయడంతో అర్హులైన ఎంతోమంది రైతులు ప్రతిరోజు మండలంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ ప్రైవేట్ సర్వేయర్ గడువు 2019 తో ముగిసిందని గతంలో తహశీల్దారు అనధికార సర్వేయర్ కు ఎలాంటి సర్వేలు చేయకూడదని, కార్యాలయానికి రాకూడదని నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఇతను ఎవరిని లెక్క చేయకుండా కార్యాలయంలో తిష్ట వేసి కొంతమంది అధికారులను వీఆర్వోలను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని అమాయక ప్రజల అవసరాన్ని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అనధికారికంగా సర్వేలు చేస్తూ రైతుల నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా ఇతను చేసే అవినీతి అక్రమాల్లో కొంతమంది రెవెన్యూ అధికారులు సిబ్బంది సైతం తమకు వచ్చిన మామూలు తీసుకొని పరోక్షంగా ఇతనికి సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ప్రైవేట్ సర్వేయర్ 2019వ సంవత్సరంలోనే తన కాంట్రాక్ట్ గడువు ముగిసినప్పటికీ ఎటువంటి జంకు బొంకు భయము లేకుండా యదేచ్ఛగా సర్వేలు చేస్తూ స్కెచ్ లు వేస్తూ అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేస్తూ అమాయక రైతులను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ప్రధానంగా గుణే మోరబాగల్,మోరబాగల్,గుడిబండ జమ్మలబండ, రాళ్లపల్లి, ముత్తుకూరు, మందలపల్లి తదితర గ్రామపంచాయతీలో అధికంగా సర్వేలు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసి సబ్ డివిజన్లు సైతం చేసినట్లుగా ఆయా పంచాయతీ రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని గుణేమోరబాగల్, పంచాయతీలోని ఒక గ్రామంలో వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి డి ఐ ఎస్ ఓ నరేంద్రబాబు వచ్చిన సందర్భంలో కూడా మండల సర్వేయర్ తో పాటు సదరు ప్రైవేట్ సర్వేయర్ హాల్ సెల్ చేయడం అత్యంత గమనార్హం. మండల సర్వేయర్ కూడా సదరు ప్రైవేట్ సర్వేయర్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాల్లో ప్రైవేట్ సర్వేలు సబ్ డివిజన్లను చేస్తుండడం పట్ల ఆయా గ్రామ సచివాలయంలో పనిచేసే రెగ్యులర్ సర్వేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండడంతో పాటు ఇటీవల మండల తహసిల్దారుకు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మండలంలో సదరు ప్రైవేట్ సర్వేయర్ అనధికారికంగా సర్వేలు చేస్తూ రికార్డులు తయారు చేస్తూ పెనుగొండలోని ఆర్డీవో కార్యాలయంలో కూడా తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట రికార్డులను సబ్ డివిజన్లను చేస్తున్నట్లు రైతులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పచ్చని కుటుంబాల్లో అన్నదమ్ముల మధ్య చిచ్చులు పెడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ సర్వేయర్ పై కఠినమైన చర్యలు తీసుకొని మండలంలోని రైతులను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.ఈ విషయంపై డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి ని వివరణ కోరగా మండల సర్వేయర్ కు నోటీసులు జారీ చేశామని అతను కార్యాలయానికి రాగానే నోటీసులు అందజేస్తామని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

బత్తలపల్లి, మే 30 ప్రభాతవార్త



మృతి చెందిన కృష్ణారెడ్డి ఫైల్ ఫోటో

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి తెలిపారు. పోలీసులు వివరాల మేరకు పూలకుంట గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడన్నారు. మండలంలోని యర్రాయపల్లి గ్రామం క్రాస్ వద్ద ఎన్ హెచ్ 42 హైవే రోడ్డు పై ఈ నెల 5 వ తేదీన పూలకుంట గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి ఇద్దరూ కలిసి మోటార్‌సైకిల్ పై యర్రాయపల్లి గ్రామం మీదుగా పూలకుంట గ్రామానికి వెళుతున్నారు. యర్రాయపల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం మలుపు తిరుగుతుండగా అనంతపురం వైపు నుండి కారు వేగంగా వచ్చి మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన కృష్ణారెడ్డి అనంతపురం ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుని భార్య దేవరపల్లి నాగలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి తెలిపారు. మృతదేహానికి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించామన్నారు.

## కుటుంబ సమస్యలతో యువకుడు ఆత్మహత్యయత్నం

వజ్రకరూరు మే 30 ప్రభాతవార్త



ఆత్మహత్యకు యత్నించిన చిన యువకుడిని 108లో ఉరవకొండకు తరలిస్తున్న సిబ్బంది

కుటుంబ సమస్యలతో ఆల్ అవుట్ తాగి మండల కేంద్రానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు శుక్రవారం ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఎస్సై నాగ స్వామి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో రహదారి పక్కన బాధితుడు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని దారిన వెళ్తున్న కొందరు గమనించి వజ్రకరూరు ఎస్సై కు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఆయన 108కు సమాచారంఅందించి చికిత్సనిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన అనంతరం కోలుకున్న బాధితుడు కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులకు తెలిపాడు .ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## నేడే మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మే 30 ప్రభాతవార్త :



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శనివారం పట్టణములోని మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పదవీ విరమణ

**- కళాశాల, సత్యం కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న వీడ్కోలు సభలు**

ఉరవకొండ, మే 30 ప్రభాతవార్త





ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ చిన్న గౌస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ నేడు పదవీ విరమణ చేయనున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఏడాది అక్టోబర్ 10వ తేదీన రూరల్ సీఐగా సయ్యద్ చిన్నగౌస్ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా॥జి.రామకృష్ణ 2019 మార్చి 3న బాధ్యతలు చేపట్టి 6 సంవత్సరాలకు పైబడి ఇక్కడ విధులు నిర్వహించారు. రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్ పదవీ విరమణ సన్మానం, ఆత్మీయ వీడ్కోలు సభ పట్టణంలోని జాతీయ రహదారి పక్కనగల సత్యం కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 4 గంటలకు జరుగనుండగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ సన్మానం, ఆత్మీయ వీడ్కోలు సభ డిగ్రీ కళాశాలలో ఉదయం 10.30 గంటలకు జరుగనుంది. రూరల్ సీఐ పదవి విరమణ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఎసీప పి.జగదీష్ ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**- వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం**

ఉరవకొండ, మే 30 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సాకే పురుషోత్తం

ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయడానికిగాను ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోవున్న కూటమి ప్రభుత్వంలో ప్రధాన భూమిక పోషిస్తున్న తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహించిన పార్టీ మహానాడులో రాష్ట్రంలోని విద్యారంగ, నిరుద్యోగ సమస్యలపై చర్చించి ఏలాంటి తీర్మాణాలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లోవున్న ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యాసంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యా కానుకలు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం ఉచిత సీట్లు కేటాయించాలన్నారు. పీజుల దోపిడిను అరికట్టడానికి తల్లిదండ్రులతో కమిటీలు ఏర్పాటుచేసి ఫీజుల వివరాలను ప్రతి పాఠశాలలోనూ నోటీసు బోర్డుల్లో వేయించాలన్నారు. నిబంధనలకు అతిక్రమించి ఎక్కడైనా అధిక ఫీజులు వసూళు చేసినా, విద్యను ఆదాయ వనరుగా మార్చుకోవాలని యత్నించినా విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## యోగాతో ప్రశాంత, ఆరోగ్యకరమైన జీవితం మీ సొంతం..!

**- యోగా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు, పెద్దలు**

ఉరవకొండ, మే 30 ప్రభాతవార్త



యోగాపై అవగాహన కల్పిస్తున్న యోగ గురువు తాటికొండ వెంకట్


ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితానికి యోగా చక్కటి మార్గమని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఈవోఆర్‌డీ పి.సతీష్‌కుమార్, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం



యోగాసనాలు వేస్తున్న చిన్నారులు

చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గ్రామ, వార్డు స్థాయి యొదలు మండలస్థాయి వరకు జరిగిన యోగా పోటీల్లో పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక షిరిడిసాయి బాబా కళ్యాణ మండపంలో యోగా పోటీలు జరుగగా యోగా గురువులు తాటికొండ వెంకట్, శ్రీవాణి, రజనికుమారి, సునీత పర్యవేక్షించారు. ఆయుష్, ఆయుర్‌తో కలిసి ఉదయం నుంచి యోగాసన, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కార్, యోగ క్విజ్, యోగ గ్రూప్ డాన్స్, యోగ సాంగ్, యోగ పెయింటింగ్, యోగ పోస్టర్ ప్రజెంటేషన్, యోగ వ్యాస రచన అంశాల్లో పోటీలు కొనసాగాయి. ఈ సందర్భంగా యోగా గురువు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ యోగాను రోజువారి కార్యకలాపాల్లో ఒక భాగంగా పెట్టుకోవాలన్నారు. యోగాతో ఒత్తిడులు దూరమైన దీర్ఘకాలిక రోగాలు సైతం నమయమై శారీరక, మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. ఏకాగ్రత, ఏదైనా సాధించగలమన్న ఆత్మవిశ్వాసం పెరిగి ఒత్తిడులను జయించి ప్రశాంతమయ జీవనం గడపవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, పీడీ సి.మారుతీప్రసాద్ ఆయుష్, ఆయుర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి...!




మృతిచెందిన వీణ

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త): పట్టణంలోని నాగులబావి వీధికి చెందిన వీణ(48)అనారోగ్యంతో మృతి చెందిందని వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... వీణ గత, కొంతకాలంగా నిద్రలేమి, తీవ్ర తలనొప్పి బాదపడుతూ పలు ఆస్పత్రులలో చికిత్సలు చేయించుకుంది. అయినా నయం కాలేదు. ఈ క్రమంలో ఈనెల 24న తన భర్త వర్ధంతి రోజు భర్తను గుర్తుకు చేసుకుని తీవ్రంగా ధుఃక్కించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో తలనొప్పి అధికం కావడంతో గురువారం రాత్రి అధిక మోతాదులో మాత్రలు మింగడంతో ఆమె అపరస్మారక స్థితిలోకి వెళ్లిం ది.దీంతో కుటుంబసభ్యులు గమనించి స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు సీఐ తెలిపారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి.కృష్ణమూర్తి

అమరాపురం మే 30 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

మండల పరిధిలో గౌడన కుంట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై కడప పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయంలో నిర్వహించిన పదోన్నతి ప్రక్రియలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా కర్నూలు జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బి. కృష్ణ మూర్తి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.గత 30 సంవత్సరాలుగా వివిధ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి లో విద్యార్థులకు సేవలందించి పదోన్నతి పై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించారు.

## పబ్లిక్ పార్క్ అన్యాక్రాంతం కాకుండా చూడండి...!

**మున్సిపల్ కమిషనర్ కు వినతి...!**

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)



మున్సిపల్ కమిషనర్కు విన్నవిస్తున్న ప్లాట్ల యజమానులు

పట్టణంలోని రేగాటిపల్లికి వెళ్లే రోడ్డు పక్కన గల 5511సీ సర్వేనెంబరులో ఉన్న పబ్లిక్ పార్క్ ను కొందరు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అక్కడున్న ప్లాట్ల యజమానులు వీరనారాయణ, రాయపాటిశివలు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్కు విన్నవించారు. ఈ మేరకు వారు కమిషనరు శుక్రవారం కలిసి సమస్యను విన్నవించారు. సర్వేనెంబరు 551 1 సీలో 9.09 ఎకరాలు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్ వారి ఉత్తర్వులు మేరకు ఆమోదించిన లే అవుట్లో ప్రైవేటుగా సేల్ డీడ్ మేరకు 110 ప్లాట్లను కొనుగోలు చేసి అందులో ప్రతి ప్లాటుకు మున్సిపల్ అధికారుల నుంచి ప్లాన్ ఆప్రూవల్చేయిం చుకుని స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. అయితే సదరు లేఔట్లో 91 సెంట్ల స్థలాన్ని పబ్లిక్ పార్క్కోసం వదిలామన్నారు. అందులో కొందరు ఆ భూమిని ఆక్రమించుకుని అక్రమ కట్టడాలుచేపడుతున్నారని వీటిపై విచారించి పబ్లిక్ పార్క్ అన్యాక్రాంతం కాకుండా, చర్యలు తీసుకోవాలని వారు కమిషనరును కోరారు.స్పందించిన కమిషనర్ విచారించితగిన చర్యలుతీసుకుంటామన్నారు.

## జూన్ 1న జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టుల ఎంపిక...!

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)




హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందనాదం సూర్యప్రకాష్ ఫైల్ ఫోటో

పట్టణంలోని బాలుర ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జూన్1న ఆదివారం సత్యసాయిజిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక జరుగుతుందని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, జిల్లా హాకీ అసోషియేషన్ సెక్రటరీ బంధనాథం సూర్యప్రకాశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీల్లో ఎంపికైన మహిళల జట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరంలో జూన్ 6 నుండి 8వతేదీ వరకు జరిగే 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొంటుందన్నారు. అక్కడ ప్రతి కనబరచిన క్రీడాకారిణిలను ఆగస్టు 1వ తే నుండి 11వ తేదీ వరకు కాకినాడలో జరిగే 15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనేందుకు హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణిలు 2006 జనవరి తరువాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారిణిలు తమ వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్తోసుకురావాలని ఆయన కోరారు.

## బలిజ కల్యాణమండప నూతన కమిటీ ఎంపిక

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)

పట్టణంలోని బుగ్గా పెద్దపెద్దన్న రోషన్న బలిజ కల్యాణమండప నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికచేశారు. ఈకమిటి నూతన అధ్యక్షులుగా జరీ సుబ్రమణ్యం, సభ్యులుగా యంబాలింగన్న, ఏరే శ్రీనివాసులు, గాండ్లమహేశ్, శాగాసురేశ్,అంబారపు శ్రీనివాసులు,సోలిగాళ్ల చిన్నవెంకటేశులు, సంకుపవన్ కుమార్, కొండ మీదరాయుడులను ఎన్నుకున్నారు. వీరిని దండుచలపతి, సత్రశాల అశ్వర్లు, పాగాల అశ్వర్థనారాయణ, రుద్రారవి, పుట్లూరు నరసింహులు, రవి, శ్రీనివాస్, కుమ్మర సుబ్రమణ్యం, గుద్దిటి మురళి, అరవిందాబాబు, లక్ష్మీనారాయణ, గోపాల్లు నూతన కమిటి సభ్యులను శాలువాలతో సత్కరించారు. అనంతరం బలిజకల్యాణ మండప అభివృద్ధికి కృషిచేస్తామని నూతన కమిటి సభ్యులు పేర్కొన్నారు.

## మహిళా సాధికారతకు మార్గదర్శిని అహల్యాభాయ్ జీవితం...!

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీమాధవ్

మహిళా సాదికారతకు మార్గదర్శిని అహల్యా బాయ్ జీవితమని మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ హరీశ్ బాబు పేర్కొన్నారు. అహల్యాబాయ్ హోల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను బీజేపీ, ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గాంధీ నగరొ చౌడమ్మ ఆలయం నుండి ఎన్టీఆర్, కళా జ్యోతిసర్కిల్ మీదుగా కాలేజ్ సర్కిల్వరకు ర్యాలీనిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పుణ్యశ్లోక అహల్యబాయ్ హోల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అహల్యబాయ్ హోల్లరే అంటే ఒక సుపరిపాలనేకాదు ఈదేశంలో అధ్యాత్మికత వైభవాన్ని భారతదేశ ఆత్మని పునప్రతిష్ట చేసిన దిశాలి అన్నారు.మహిళా సాధికారతకు ఆమె ప్రవేశపెట్టిన మార్గం నేటికి సమకాలినిదన్నారు. అహల్యబాయ్ హోల్డరే అంటే ఒక సుపరిపాలనేకాదు ఈదేశంలో అధ్యాత్మికత వైభవాన్ని భారతదేశ ఆత్మని పునప్రతిష్ట చేసిన దిశాలి అన్నారు.మహిళా సాధికారతకు ఆమె ప్రవేశపెట్టిన మార్గం నేటికి సమకాలిని ప్రపంచడానికి పాఠం చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బూదిలి సుదర్శన్, అనంతపురం మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణయాదవ్, పట్టణ అధ్యక్షులు జింకాచంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబుళేశు. నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

## ప్రజల కళ్ళల్లోకి ఇసుక కొడుతున్న ట్రాక్టర్లు

రాయదుర్గం, మే 30 ప్రభాతవార్త

ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న వారు పైన తార్పలు కట్టకుండా ఉండడం వలన ప్రజల కళ్ళల్లోకి ఇసుక పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు.కనేకల్ మండల పరిధిలోని గంగలాపురం రొచ్చుమర్రి ఆదిగానపల్లి గ్రామాల వద్ద గల ఇసుక దిబ్బల నుండి ఇసుకను తరలించే వాహనదారులు జాగ్రత్త పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గాలికాలం మొదలైంది ఈ గాలి వేగానికి ఇన్సూరెన్స్ ట్రాక్టర్లతో తరలిస్తున్న ఇసుక రేణువులు వెనక వచ్చే ద్విచక్ర వాహనదారులు మరియు ప్రజల కళ్ళల్లోకి పడుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు, వాహనాల్లో ఇసుక తరలించే సమయంలో వాహనదారులు ఇసుక పైన పట్టాలు కప్పుకుని ఇసుకను తరలించేలా చర్యలు తీసుకోవాల నీ కోరుచున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం...!

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)



సీఐటీయూ జెండావిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పట్టణంలో సీఐటీయూ కార్యాలయం నవీంపంలో సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను మండల కన్వీనర్ జేవీరమణలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కాపాడటం కోసం కనీస వేతన చట్టం అమలు కోస 1970 మే 30న పశ్చిమబెంగాల్ లో జాతీయ కార్మికసంఘం సీఐటీయూ ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీఐటీయూ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా అనేక రకాల కార్మిక వ్యతిరేకచట్టాలను తీసుకుని వస్తున్నారన్నారు. అందులో భాగంగా 44 కార్మికచట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కో కన్వీనర్లు అయూబ్ఖాన్, ఎల్ఆదినారాయణ, హైదరవలి, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి. నాయకులు చం ద్రకళ, పోతక్క, బాబు, చెన్నకేశవులు, ఒలప్ప, రమణమ్మ, బొగ్గు నాగరాజు,

## ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుచేయాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్**

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)




మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్

పట్టణంలో చేనేతవృత్తి పై అన్నివర్గాల ప్రజలు ఆచారపడి జీవిస్తున్నారని, వారికోసం చేనేత క్లస్టర్ను ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేశ్ డిమాండ్చే శారు. స్థానిక ఎన్జీఓహోం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడా రు... పట్టణంలో వేలాది మంది చేనేత వృత్తిపై ఆదారపడిజీవిస్తున్నారని అయితే ప్రభుత్వాలు మారుతున్నాయే కానీ చేనేతల సమస్యలను పరిష్కరించేవారు కరువయ్యారన్నారు. గతంలో అందించే పథకాలను అమ లు చేయకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. ప్రదానంగా చేనేత క్లస్టర్ ను తక్షణమే ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలన్నారు. ముడిపట్టుసరుకుల రాయితీని అందించాలన్నారు. ఎన్నికల ముందు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలన్నారు. అదేవిధంగా ఆర్డీటీ రెన్యూవల్ విషయాన్ని పరిష్కరించాలని లేనిచో కాం గెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటయాత్రలో అఖిల పక్షాన్ని కలుపుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామన్నారు.

## 19వ క్రస్ట్‌గేట్ నిర్మాణంలో జాప్యం....

**- తుంగభద్ర ఆయకట్టు రైతుల ఆందోళన**



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు పురుషోత్తంగౌడ

బళ్లారి, మే30, ప్రభాతవార్త;

కర్ణాటక-ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రైతుల జీవనాడిగా ఉన్న తుంగభద్ర జలాశయం 19వ క్రస్ట్‌గేట్ ఏర్పాటు చేయడంలో టీబీ బోర్డు అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలక్ష్యం చేస్తున్నారని, దీంతో డ్యాంలో నీటి సేకరణకు ఇబ్బంది తలెత్తే ప్రమాదం ఉన్నదని, నీటి సేకరణ జరగకపోతే తుంగభద్ర ఆయకట్టు భూముల రైతులు ఆందోళనతో ఉన్నారని తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు పురుషోత్తంగౌడ తెలిపారు. నగరంలో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన 1953లో టీబీ డ్యాంకు అమర్చిన అన్ని క్రస్ట్‌గేట్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, డ్యాంలో హెచ్చు నీరు చేరినప్పుడు ఈ గేట్లు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నదని, దీంతో డ్యాంలో 60 నుంచి 70 టీఎంసీల నీటిని మాత్రమే సేకరించాలని జలాశయాల ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యకుమార్ టీబీ బోర్డు అధికారులకు తెలిపారని, ఇలాగైతే రైతుల రెండో పంటకు నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. కావునా జలాశయంలో 25 టీఎంసీల నీరు వచ్చి చేరిన వెంటనే తుంగభద్ర డ్యాం కాలువలకు నీరు వదలాలని, రైతుల పంటల సాగుకు అనుకూలం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల రైతులకు ఒక నెల ముందే వ్యవసాయ కార్యకలాపాలకు నీరు లభించడంతోపాటు రెండో పంటకు ఎంతో అనుకూలమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన క్రస్ట్ గేట్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం టెండర్ బ్రిడ్‌లు ఆహ్వానించినట్లు చెబుతున్నారే తప్పా ఇంతవరకు క్రస్ట్ గేట్లు మార్చే కార్యాన్ని చేపట్టలేదని, ఇప్పుడు టెండర్లు పిలిస్తే వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లేదా మార్చిలో పనులు జరిగే అవకాశం ఉంది. ఒక్కో క్రస్ట్ గేటు 20/60 అడుగుల వరకు ఉంటుంది. డ్యాంకు సంబంధించి మొత్తం గేట్లను అమర్చేందుకు సుమారు రూ.2 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది, అంత డబ్బు వెచ్చించి, సమయానికి సరిగ్గా రైతులకు నీరు వదలకపోతే ఉపయోగమేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కావేరికి ఇచ్చినంత ప్రాధాన్యత తుంగభద్ర నది, జలాశయానికి ఇవ్వడంలేదని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీసీఎం డి.కె.శివకుమార్‌లు తక్షణమే తుంగభద్ర డ్యాం క్రస్ట్ గేట్లను ఏర్పాటు చేసే కార్యాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ముందుగానే రైతుల పంటలకు కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో తాము ఉగ్ర పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంలో రైతుసంఘం పదాధికారులు కొంచిరేఠి మల్లప్ప, గోవిందప్ప, శ్రీధరగడ్డ వీరన్నగౌడ, ఖాజావలిసాబ్, ముష్టగట్టి భీమన్నగౌడ, దొడ్డ మల్లప్ప, హచ్చొళ్లి సిద్ధయ్యస్వామి, బసవరాజప్ప, ఉమేష్‌గౌడ, గెనికహాళ్, శరణప్ప, మల్లారెడ్డి, జాలిహాళ్ శ్రీధర్‌గౌడ, పంపన్నగౌడ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా కొత్త పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి టౌన్, మే 30, ప్రభాతవార్త



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

రాష్ట్రంలో పింఛన్ తీసుకునే పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు, జూన్ 1న ఆదివారం కావడంతో మే 31న ఉ.7గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల పంపిణీకార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. ఇంటిలో పింఛన్ వస్తున్న యజమాని ఆస్మాత్తుగా మృతి చెంది ఉంటే ఆ స్థానంలో అతనిభార్యకు కొత్తగాపింఛన్ మంజూరయ్యేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు నుంచే వారికి కొత్త పింఛన్ల అందజేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి చేతుల మీదుగా పించర్ల పంపిణ కొత్తచెరువు మండలం లో ఉదయం 8 గంటలకు ఇరగంపల్లి, 8.15 గంటలకు, నాగిరెడ్డిపల్లి లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొంటారు. అదేవిధంగా బుక్కపట్నం మండల కేంద్రంలోని కోటవీధిలో 8.45 గంటలకు ,బుచ్చయ్య గారి పల్లి లో ఉదయం 9:30 గంటలకు, జానకం పల్లిలో 10 గంటలకు పింఛన్లు పంపిణీ చేపడతారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 10:30 గంటలకు కర్ణాటక నాగేపల్లి లో ఉదయం 10. 45 గంటలకు ఎనుముల పల్లిలో ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతారు.

## ఈవీఎం, గోదామును తనిఖీ చేసిన జేసీ...!

ధర్మవరం, మే 30(ప్రభాతవార్త)



తనిఖీ అనంతరం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న జేసీ

పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదాము ను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శుక్రవారం తనిఖీ చేపట్టారు. వివిధ రాజకీయ పార్టీలనాయకుల తో కలిసి ఈవీఎం గోదామును తనిఖీచేశారు.గోదాముకు వేసిన తాళాలను పరిశీలించడంతో పాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశీలించారు. అనంతరం రికార్డులను కూడా పరిశీలించి సంతకాలు చేశారు. పోలీసుభద్రత మరింత పటిష్టంగా ఉండాలని సూచించారు. ఆర్డీఓ, తహశీల్దార్ అప్పుడప్పుడు ఈవీఎం గోదామును తనిఖీచేయాలని సూచించారు. జేసీ వెంట ఆర్డీఓ మహేశ్, తహశీల్దార్ నటరాజ్, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, ఈడీటీ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - డీఎస్పీ విజయ్ కుమార్

పుట్టపర్తి, మే 30, ప్రభాతవార్త

చట్టాలు పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలోని కర్ణాటక నాగిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి విజయ్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ, రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. తాజాగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగన్న గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 2 నుంచి శ్రీ పార్శ్వనాథ్ జైన్ శ్వేతాంబర్ మందిరం శతాబ్ది ఉత్సవాలు



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ పార్శ్వనాథ్ జైన్ శ్వేతాంబర్ మందిరం కార్యదర్శి రోషన్‌జైన్

బళ్లారి, మే30, ప్రభాతవార్త;

నగరంలోని జైనుల ఆరాధ్య దైవం శ్రీ పార్శ్వనాథ్‌జైన్ శ్వేతాంబర్ మందిరం శతాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుంచి 6వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరగనున్నట్లు మందిరం కార్యదర్శి రోషన్‌జైన్ తెలిపారు. జైన్ ఆలయంలో శుక్రవారంనాడు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన ఆయన శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ వివిధ మహాపూజలు జరుతాయని, ఉదయం 9 గంటల నుంచి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ప్రసాదం వితరణ జరుగుతుందని, ప్రతిరోజూ రాత్రి 7;30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జూన్ 5న పరమాత్మ భవ్య శోభాయాత్ర, ఉదయం 8;30 గంటలకు దేవస్థానం నుంచి ప్రారంభమై, నగరంలోని ప్రముఖ రోడ్ల గుండా కొనసాగి జైన్ మందిరానికి శోభాయాత్ర చేరుకుంటుందని, గత 150 సంవత్సరాల క్రితం వివిధ గ్రామాల నుంచి వ్యాపార నిమిత్తం బళ్లారికి వచ్చిన జైనుల కుటుంబాలు బళ్లారిలో స్థిరపడి వివిధ వ్యాపారాలు చేసుకుంటూ సమాజంలో తమవంతు సహాయం నిరుపేద ప్రజలకు చేస్తున్నట్లు చెప్పారు. నగరంలో తమ ఆరాధ్య దైవానికి చెందిన మందిరం లేకపోవడాన్ని గమనించి 1925 జూన్ 3వ తేదీన ఈ మందిరాన్ని నిర్మించడం జరిగింది. శ్రీ పురుషదానీయ పార్శ్వనాథ్ విగ్రహం ప్రతిష్టాపన చేసి నిత్యం పూజలు చేయడం జరుగుతుందని, దక్షిణ భారతదేశంలో మూడు గోపురాలచే నిర్మితమైన ప్రథమ మందిరం ఇదేనన్నారు. దీంతోపాటు నగరంలో ఏడు జైనుల దేవాలయాలు ఉన్నాయని, వాటిల్లో మొదటి జైన్ మందిరం ఇదేనని పూర్తిగా దాతల ఆర్థిక సాయంతో నిర్మాణం జరిగిందని, ఇది జైన్ శ్వేతాంబర తెగకు చెందినదని, నగరంలో ప్రస్తుతం 650కు పైగా జైనుల కుటుంబాలు ఉన్నారని వివరించారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం స్వామిజీచే ప్రవచనాలు, నిత్య ధ్యానం ఆలయంలో జరుగుతుందని చెప్పారు. తమ జైన్ సమాజం నుంచి అనేక సేవా కార్యక్రమాలు బళ్లారి ప్రజలకు చేపట్టినట్లు, నేటికీ అవి కొనసాగుతున్నాయని చెప్పారు. 15 సంవత్సరాలుగా ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి 200 మందికి రోటీఘర్ ద్వారా కేవల రూ.1కే చపాతీ, భోజనం అందజేస్తున్నామని, కణేకల్ రోడ్డులో 90 సంవత్సరాలుగా తమ జైన్ సమాజంచే గోశాల నడుపుతున్నట్లు, అందులో 460 ఆవుల పెంపకం జరుగుతున్నదని, కోవిడ్ సందర్భంలో తమ జైన్ సమాజంచే ఐసోలేషన్ సెంటర్ నిర్వహించి కోవిడ్ రోగులకు సేవలు అందజేసినట్లు, ఆ సమయంలో తమ సమాజంచే బట్టలు, ఆహారం, రేషన్ సరుకులు నిరుపేదలకు పంపిణీ చేసినట్లు చెప్పారు. లాక్‌డౌన్ సమయంలో 40 రోజుల వరకు ప్రతిరోజూ ప్రజలకు భోజనం వ్యవస్థ, ఉచిత ఆరోగ్యం, కంటి చికిత్స శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. పత్రికాగోష్టిలో జైన్ సమాజానికి చెందిన ప్రముఖులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

